# 27

# తగని చోట రక్షణను వెదకిన రాజు

## యూదా రాజైన ఆహాజు

## (2 రాజులు 16)

క్రీ.పూ. ఎనిమిదవ శతాబ్దం తరువాత భాగములో నీవు యూదాలో నివసిస్తున్నట్లయితే, మరియు దేవుని ఆజ్ఞలకు సామర్థ్యము కొలది విధేయత చూపే భక్తిగల తలిదండ్రులను నీవు కలిగియున్నట్లయితే, మరియు నీ పిల్లలకు నీవలా తర్ఫీదు ఇస్తున్నట్లయితే, "నీవు రాజైన ఆహాజులా ఎదగాలని నేను నిరీక్షిస్తున్నాను"[1] అని నీవు నీ పిల్లలతో ఎప్పుడూ చెప్పవు. పైగా నీవు, నీ పిల్లలు ఆహాజులా ఎదగకూడదని నిరీక్షించవచ్చును! ఎందుకు? ఎందుకంటె, ఆహాజు మహా దుర్మార్గులలో ఒకడు – యూదా రాజులందరికంటే[2] – మహాదుర్మార్గుడు కాక పోవచ్చును.

దుర్మార్గుడని పేరు సంపాదించుటకు ఆహాజు ఏమి చేశాడు? మరియు అతని జీవితము నుండి మనమేమి నేర్చుకొనగలము?

### దేవునియందలి విశ్వాసమును అతడు తిరస్కరించాడు మరియు ఇతర దేవతలను ఆరాధించాడు

ఆహాజు అనేక పాపాల పునాది నుండి, అతడు అబద్ధపు దేవతలను సేవించుటకు జీవముగల దేవుని విడచిపెట్టాడనుట వాస్తవము. రెండవ రాజులు మనకు ఇలా చెబుతుంది:

> రెమల్యా కుమారుడైన పెకహు ఏలుబడిలో పదునేడవ సంవత్సరమందు యూదా రాజైన యోతాము కుమారుడగు ఆహాజు ఏలనారంభించెను. ఆహాజు ఏలనారంభించినప్పుడు ఇరువది యేండ్లవాడై యెరూషలేమునందు పదునారు సంవత్సరములు ఏలెను. తన పితరుడగు దావీదు తన దేవుడైన యెహోవా దృష్టికి నీతిగా ప్రవర్తించినట్లు అతడు ప్రవర్తింపక ఇశ్రాయేలీయుల ముందర నిలువకుండ యెహోవా వెళ్లగొట్టిన జనులు చేసిన హేయమైన క్రియలు చేయుచు, తన కుమారుని అగ్ని గుండమును దాటించెను. మరియు అతడు ఉన్నత స్థలములలోను కొండ మీదను సమస్తమైన పచ్చని వృక్షముల క్రిందను బలులు అర్పించుచు ధూపము వేయుచు వచ్చెను (2 రాజులు 16:1-4).

రెండవ దినవృత్తాంతములు, "అతడు ఇశ్రాయేలు రాజుల మార్గములందు నడచి, బయలు దేవతా రూపములుగా పోత విగ్రహములను చేయించెను" అని జత చేస్తుంది (2 దినవృత్తాంతములు 28:2). దేవుడు యూదాను హీనపరిచాడు ఎందుకంటె, "ఆహాజు యూదా దేశమును దిగంబరినిగా చేసి యెహోవాకు ద్రోహము చేసియుండెను" (2 దినవృత్తాంతములు 28:19) వాస్తవముగా, ఆహాజు ఇశ్రాయేలు రాజుల మార్గముల యందు నడిచాడు, అంటె, తప్పు దేవతలను ముఖ్యముగా బయలును ఆరాధంచుటకు

ప్రభువైన యెహోవాను తిరస్కరించాడు.

*పాపపు స్థితిలో ఉన్న మానవుని హృదయములో బహుశా విశ్వాసలేమి - ఉంటుంది, లేక దేవుని గూర్చిన తప్పు అవగాహన ఉంటుంది.* ఒక వ్యక్తి దేనిని ఆరాధిస్తాడు పాపమునకు లేక జ్ఞానమునకా, లేక సంతోషమునకా లేక ధనానికా దేని ఎదుట సాగిలపడతాడు - ఇది అతను ఎలా జీవిస్తున్నాడో అనే దానిని అంత ఎక్కువగా వివరిస్తుంది.

### అతడు విగ్రహాలను ఆరాధించాడు మరియు హేయమైన క్రియలు చేశాడు

నిస్సంశయముగా ఆహాజు అనేక పాపకార్యాలు చేసి ఉంటాడు. అయితే అతడు చేసిన బహు చెడ్డ కార్యం 2 రాజులు 16:3లో సూచించబడినది. "అతడు ఇశ్రాయేలీయుల ముందుర నిలువకుండ యెహోవా వెళ్లగొట్టిన జనులు చేసిన హేయమైన క్రియలు చేయుచు, తన కుమారుని అగ్నిగుండమును దాటించెను"[3] (2 రాజులు 16:3). ఇంకొక మాటలో చెప్పాలంటె, అన్యుల ఆచారమైన మానవ బలినర్పించు కార్యములో ఆహాజు పాలిభాగస్థుడయ్యాడు![4] కనానీయులకు పిల్లల బలి నిరాశను తెలిపే కార్యం; రాజు మరికొంత సేపటిలో ఓడింపబడ బోతున్నాడు అనుకొన్నప్పుడు, అతడు తన కుమారుని బలిస్తాడు.[5] అలాంటి సందర్భాలలో దేవతలు వారు చేసిన కార్యము చూచి, రాజు యొక్క శ్రేష్ఠమైన బలిద్వారా కదిలింపబడి, తన శత్రువుల నుండి విడుదల చేస్తాదేమో ననే ఆశ. బలికి కారణం ఎదయినప్పటికి, దానికి క్షమాపణ లేదు. అది ఇంకా తప్పే.[6]

కేవలం అది తప్పు అని చెప్పటం నిజస్థితిని తక్కువ చేసి చెప్పుటయే! "తన కుమారుని అగ్ని గుండము దాటించెను" అని ఊరకే చదివి, "ఆయన అది చేసి ఉండడు" అని చెప్పలేము. భయంకరమైన ఆహాజు పాపమును బట్టి మనము ఉగ్రులమై పోవాలి! అలాంటి అభ్యాసాన్ని మనమేమని చెప్పగలము? అది హేయమయినది - అది ఆహాజు, నిజ దేవుడైన ఒకనినుండి విగ్రహాలను సేవించుటకు తిరుగుటకు కారణమయింది!

*క్రొత్త నిబంధనలో, దేవుని గూర్చి తప్పు అవగాహన, లేక అబద్ధపు దేవతలు ఆరాధించుట, పాప కార్యాలకు నడిపించుట మనం చూడవచ్చును.* రోమీయులుకు 1వ అధ్యాయములో పౌలు దానిని కనుగొనటం జరిగింది. "... వారు అక్షయుడగు దేవుని మహిమను క్షయమగు మనుష్యుల యొక్క" రూపమునకు మార్చి బొమ్మలను ఆరాధించారు (రోమీయులకు 1:21-23). కాబట్టి దేవుడు వారిని అన్ని "తుచ్ఛమైన అభిలాషలకు" అప్పగించాడు (రోమీయులకు 1:24-32). దేవుడైన యెహోవాను ఆరాధించుటలో వారి తిరస్కరణ, వారి చెడు ప్రవర్తనకు కారణమయింది.

నేడు కొందరు, ఒక వ్యక్తి ఏమి నమ్మినా పరవాలేదు అని ఆలోచిస్తున్నట్లు కనిపిస్తుంది. వారు అధర్ములు! దేవుని గూర్చి నీ నమ్మకం, లేక దేవుని యందు విశ్వాసముంచుటను తిరస్కరించుట మరియు ఇతర దేవుని అనుసరించుట ఇదంతా లోకంలో వ్యత్యాసాన్ని కలిగిస్తుంది! ఉదాహరణకు, ఎందుకు చాలామంది వివాహానికి బయట లైగింక సంబంధం కలిగియుండుటలో ఏమి తప్పులేదని ఆలోచిస్తున్నారు? ఎందుకంటే, వారు దేవుని మరియు స్పష్టమైన ఆయన వాక్యాన్ని తిరస్కరించయినా ఉండాలి, లేక వారు బహు పిరికివారైనా, బహు బలహీనుడైనా బహు ప్రేమకలిగిన వాడైనా, లేక తనకు అవిధేయులైన వారిని శిక్షించుటకు అసలు పట్టించుకోని దేవుని యందు నమ్మికయుంచి యుండాలి! మనకు అందించబడే

సందేశమేమంటే, దేవునియందలి మన విశ్వాసాన్ని కాపాడుకోవాలి, నీతి కలిగిన జీవితాలు జీవించాలి, మరియు అలాంటి హేయమైనవి అభ్యసించుటలో దోషారోపణ కలిగియుండ కూడదు!

### అతడు దేవుని నుండి కాక మానవుని నుండి సహాయాన్ని వెదికాడు

సమర్పింపబడిన స్థలము ద్వారా మనము తీర్పు తీర్చబడవలసినట్లయితే, దేవుని సహాయము కంటే, ఇతర ఆధారాలనుండి సహాయం పొందుటకు ఆహాజు ప్రయాత్నాల వృత్తాంతము, అతని పాలనలో అతి ప్రాముఖ్యమైన సంఘటన మరియు బహు భావగర్భితమైన పాపము. ఈ సంగతినుండి ఆహాజు కథ ఇతర జాతులతో వివాదాలు మరియు ఆ సమస్యలు పరిష్కారించుటకు అతడెలా ప్రయత్నించాడు అను వాటికి సంబంధించి ఉంటుంది.

### అతని సమస్యలకు కారణం

ఆహాజు సమస్యలకు కారణమేమిటి? దినవృత్తాంతముల గ్రంథకర్త ఆహాజు విగ్రహారాధనను బట్టే అని వ్రాశాడు, "అందుచేత అతని దేవుడైన యెహోవా అతనిని సిరియా రాజు చేతికి అప్పగించెను" (2 దినవృత్తాంతములు 28:4, 5). తరువాత, ఇశ్రాయేలు రాజు యూదా అనేక మనుష్యులను చంపెను అని మనం తెలుసుకొంటాము. "వారు తమ పితరుల దేవుడైన యెహోవాను విసర్జించినందున వారికిట్టి గతి పట్టెను" (28:6). తరువాత, "ఆహాజు యూదా దేశమును దిగంబరినిగా చేసి యెహోవాకు ద్రోహము చేసి యుండెను గనుక యెహోవా ఇశ్రాయేలు రాజైన ఆహాజు చేసిన దానిని బట్టి యూదావారిని హీనపరచెను" (28:19) అని అధ్యాయం చెబుతుంది. ఆహాజు దేవుని విడచి విగ్రహాల సేవకు తిరిగినప్పుడు తనపైకి (మరియు తన దేశముపైకి) సమస్యలు తెచ్చాడు.

### సమస్య: ఇతర దేశాలు దండెత్తుట

ఆహాజు విగ్రహారాధన ద్వారా తేబడిన సమస్య ఏమిటి? అన్ని ప్రక్కలనుండి యూదాపైకి దండెత్తటం. ఎందుకు? సిరియా రాజైన రెజీను, రెమల్యా కుమారుడు మరియు ఇశ్రాయేలు రాజు అయిన పెకహు, స్పష్టంగా, అష్షూరు రాజునకు ఎదురు తిరుగుటకు ఆలోచిస్తున్నారు. వారి కూటమితో కలిసికొనుటకు వారు ఆహాజును ఆహ్వానించారు. అతడు తిరస్కరించినప్పుడు వారు యూదాపై[7] దండెత్తుటకు నిర్ణయించుకొని, యెరూషలేమును పట్టుకొని, ఆహాజును పదవినుండి తొలగించి, కీలుబొమ్మ రాజును సింహాసనముపై ఉంచారు (యెషయా 7:6) – ఈ రాజు వారేమి కోరితే అది మాత్రమే చేయువాడు.

వారి దండయాత్రలు కొంతమట్టుకు విజయం సాధించాయి. ఏలతు ఓడ రేవు పట్టణాన్ని సిరియా రాజు పట్టుకొన్నాడు (2 రాజులు 16:6; "ఎలోతు" అని కూడ పిలువబడినది 2 దినవృత్తాంతములు 26:2లో లాగా) మరియు "సిరియనులు అతని ఓడించి అతని జనులలో చాలా మందిని చెరపట్టుకొని దమస్కునకు తీసుకొని పోయిరి" (2 దినవృత్తాంతములు 28:5). ఇశ్రాయేలు రాజు కూడ చంపబడ్డాడు మరియు యూదా ప్రజలనేకులు చంపబడ్డారు (28:5–15). దీనికి జత, ఇశ్రాయేలు, సిరియా విజయం ద్వారా బలపరచబడి ఎదోమీయులు, ఫిలిష్తీయులిద్దరూ యూదాపై దండెత్తి అనేక మంది స్థానికులను చెరపట్టటమో లేక చంపటమో

చేశారు (28:17, 18).

అయినప్పటికి, పెకహు మరియు రెజీనుల ప్రయత్నాలు పూర్తి విజయాన్ని చేకూర్చ లేదు. పట్టణములో అధిక భాగాన్ని జయించారు; అయితే, వారు ఆహాజు పాలిస్తున్న యెరూషలేమును ముట్టడించినప్పుడు, వారు పట్టణాన్ని పట్టుకోలేక పోయారు (2 రాజులు 16:5).

**అతడు సహాయం వెదికాడు**

ఆహాజు ఘోరమైన సంకటాలలో ఉన్నాడు. అతని దేశము అధిక భాగము శత్రువులచేత కొట్టివేయబడినది. మరియు అతడు రాజ్యము - కోల్పోవుటకు అతి సమీపములో ఉన్నాడు. అతడేమి చేయాలి? ఆహాజు ఆ ప్రశ్న ఎదుర్కొంటుండగా, ప్రవక్తయైన యెషయా అతనిని కలుసుకొని, పెకహు మరియు రెజీను అను ఇద్దరు రాజులకు భయపడకుండా, విడుదల కొరకు కేవలం దేవునియందు నమ్మికయుంచమని చెప్పాడు. ఆహాజుకు ఈ మాటలు చెప్పవలెనని యెషయాకు ఆజ్ఞాపింపబడినది: “భద్రము సుమీ, నిమ్మళించుము; పోగరాజుచున్న ఈ రెండు కొరకంచు కొనలకు, అనగా రెజీనును, సిరియనులు, రెమల్యా కుమారుడును అనువారి కోపాగ్నికి జడియకుము, నీ గుండె అలియనీయకుము” (యెషయా 7:4ఎ). యెషయా, అతని శత్రువులు అతనికి విరోధముగా పన్నుతున్న కుట్రలలో వారు విజయము సాధించలేరని అతనికి విరోధముగా రాజుకు నమ్మిక కలిగించాలి. ఆయనకు వచ్చిన దేవుని సందేశం ఇది. “ఆ మాటలు నిలువదు, జరుగదు” (యెషయా 7:7). తరువాత దేవుని ప్రవచనం నిజమవుతందని నమ్ముటకు ఒక సూచనను అడగమని ఆహాజు ఆజ్ఞాపించబడ్డాడు; అయతే అబద్ధపు భక్తితో రాజు సూచన కొరకు అడుగుటకు నిరాకరించాడు (యెషయా 7:10-12). ఏమైనా ఓదార్పు ప్రవచనముతో దేవుడతనికి సూచన ఇచ్చాడు:

> … ఆలకించుడి, కన్యక గర్భవతియై కుమారుని కని అతనికి ఇమ్మానుయేలను పేరు పెట్టును … కీడును విసర్జించుటకును మేలును కోరుకొనుటకును ఆ బాలునికి తెలివిరాక మునుపు నిన్ను భయపెట్టు ఆ ఇద్దరు రాజుల దేశమును పాడు చేయబడును (యెషయా 7:14-16).[8]

కొద్ది సంవత్సరములలో, పెకహు మరియు రెజీను ఓడింపబడుట ఆహాజు చూడబోతున్నాడు.

శత్రువులకు వ్యతిరేకంగా అష్షూరు నుండి సహాయం వెదకుటకంటె, విడుదల కొరకు దేవుని యందు నమ్మిక యుంచమని ఆహాజును ప్రోత్సాహించటం యెషయా యొక్క ఉద్దేశం.[9] అతని పని సఫలం కాలేదు. ఇద్దరు రాజుల నుండి విడిపించమని ఆహాజు అష్షూరును వేడుకొన్నాడు; అతడు, యూదాకు సహాయము చేయమని కోరుటకు తిగ్లత్పిలేసెరునకు విలువైన కానుకలు పంపించాడు (2 రాజులు 16:7, 8). ఆహాజు ఇంతకు ముందే దేవుని యందలి విశ్వాసమును తిరస్కరించుట వలన, అతడు మానవుని వైపు తిరిగాడు. అతని రాజ్యం త్వరలో కోల్పోబోతున్నట్లు అతడు గమనించినప్పుడు, అతనికి సహాయం అవసరమైనది, అష్షూరు రాజైన తిగ్లత్పిలేసెరకు మనవి చేసుకొనుట ద్వారా మాత్రమే తాను సహాయం పొందగలననేది అతనికి తెలిసిన మార్గం.

### సహాయము కొరకైన అతని కోరికకు ఫలితము

ఒక దృక్పథము నుండి చూస్తే, ఆహాజు వ్యూహం ఫలించింది. సిరియా, ఇశ్రాయేలు రెండింటిపై దండెత్తి వారిని ఓడించి, యూదాను వారి శత్రువుల నుండి విడిపించుటకు అష్షూరు రాజు ప్రతిస్పందించాడు.

మరొక విధముగా, అతని వ్యూహం త్రిప్పికొట్టబడినది. యూదా సిరియా మరియు ఇశ్రాయేలు నుండి విడిపింపబడినప్పటికి, వాస్తవానికి యూదా అష్షూరుకు తాకట్టు పెట్టబడినది! దినవృత్తాంతముల రచయిత దానినిలా చెప్పాడు, "అష్షూరు రాజైన తిగ్లత్పిలేసెరు అతని యొద్దకు వచ్చి అతనిని బాధపరచెనేగాని అతని బలపరచలేదు" (2 దినవృత్తాంతములు 28:20). యూదా సిరియా, ఇశ్రాయేలుకు సిరియాకు బానిస కాకుండా తప్పించుకొన్నది, కేవలం అష్షూరకు బానిసవుటకు మాత్రమే!

### అతడు దేవుని బలిపీఠమునకు బదులుగా తన బలిపీఠమును ఉంచాడు

ఆహాజు, అష్షూరు విజేతను కలసుకొనుటకు దమస్కుకు ప్రయాణం చేయుటద్వారా తన మరియు యూదా పరిస్థితిని కూడ మిక్కిలి చెడ్డదిగా చేసుకొన్నాడు (2 రాజులు 16:10). అతడక్కడుండగా, అబద్ధ దేవతల నారాధించుటకు ఉపయోగించు ఒక బలిపీఠమును నిర్మించి యెరూషలేము దేవాలయములో పెట్టాడు, దేవుని సూచనతో నిర్మించబడిన ఇత్తడి బలిపీఠమునకు బదులు దానిని ఉంచాడు (2 రాజులు 16:12-16).

మనకింకా ఇలా చెప్పబడినది, "తన్ను ఓడించిన దమస్కు వారి దేవతలకు బలుల అర్పించెను" మరియు "యూద దేశములోని పట్టణములన్నిటిలోను అతడు అన్యుల దేవతలకు ధూపము వేయుటకై బలిపీఠములను కట్టించి ..." (2 దినవృత్తాంతములు 28:23-25). అతడింకా, "యెహోవా మందిరపు తలుపులను మూసివేయించాడు" (2 దినవృత్తాంతములు 28:24)! యాజకులు దానిలో ప్రవేశింపకుండునట్లు, అతడు మందిరములోని పరిశుద్ధ స్థలము తలుపులను మూయించి వేశాడు. అష్షూరుతో ఆహాజు సంబంధము జాతిని విశ్వాస భ్రష్టత్వములోనికి నెట్టివేసింది!

యూదా పాపమును బట్టి, దేశమును, రాజును అతని ప్రజలను బాగుచేయుటకు దేవుడు శత్రువులను పంపించాడని ఆహాజు గమనించి యుండవలసినది. అప్పుడతడు తన పాపముల విషయమై మారమనస్సు పొంది, విడుదల కొరకు దేవునియందు నమ్మికయుంచేవాడు. అతడలా చేసినట్లయితే, యూదా శత్రువుల నుండి రక్షింపబడి యుండేది.

## మన కొరకు పాఠాలు

### దేవుని వైపు తిరుగుట

దేవునివైపు చూచుటకు బదులు ఆహాజు అష్షూరు సహాయమడిగాడు, ఆ వాస్తవం నుండి మనమేమి నేర్చుకొంటాము? మనము ఇబ్బందిలో ఉన్నప్పుడు, మనము దేవునికి ప్రార్థించుట ద్వారా, దేవుని వాక్యము చదవటం ద్వారా దేవుని నుండి సహాయాన్ని వెదకాలి. ఇప్పుడు, మరెప్పటికి రక్షణ కనుగొనవలెనంటె ఆయనే కచ్చితమైన మార్గము.

వారికి రక్షణ అవసరమని నేడు అనేకులకు తెలుసు; అంటే, వారి జీవితాలలో ఏదో కొదువయ్యిందని వారికి తెలుసు. వారు నిరీక్షణలేని తనాన్ని, నిస్సహాయత, నిరాశ మరియు నిరుత్సాహాన్ని అనుభవిస్తారు. వారేమి చేస్తారు? వారేవైపునకు తిరగాలి? చాలామంది, తప్పు స్థలములో రక్షణను – శాంతిని, సంతోషాన్ని, నెరవేర్పును – కనుగొనాలని, పాపకార్యములవైపు తిరుగుటకు ప్రయత్నిస్తారు. మైకములో ఉండుటకు మత్తుమందులు తీసుకొనేవారు, మరచిపోవుటకు మత్తు పానియాలు త్రాగేవారు, లేక నెరవేర్పును (కార్యసిద్ధిని) కనుగొనుటకు లైంగిక దుర్నీతిలో పని కలిగయున్నవారు; ఆ కార్యముల నుండి బానిసత్వమును విడిచి స్వేచ్ఛను కనుగొన్నాము అనుకొంటారు. వారు సంతోషమనే ఫలితాన్నిస్తాయి అనుకొన్న వారి క్రియలు, సంతోషానికి బదలు దుఃఖాన్ని తెస్తాయి; వారిని తృప్తిపరుస్తున్నాయి అనుకొన్న వారి అభ్యాసాలు చివరకు వారికి నిరర్థక అనుభూతులను మాత్రమే మిగులుస్తాయి.

పాపము నుండి, సంతోషము, తృప్తి మరియు నిరీక్షణ అను ఫలమును తెచ్చే రక్షణను నీవెక్కడ కనుగొంటావు? రక్షణను కనుగొనే ఒకే ఒక స్థలము యేసు క్రీస్తు నందున్నది (అపొస్తలుల కార్యములు 4:12)! ఆయన వాక్యము ద్వారా నీవాయనను కనుగొనవచ్చును (యోహాను 8:31, 32; 17:17). ఆ వాక్యము ఆయన యందు నమ్మిక యుంచుటకు (యోహాను 8:24) మరియు సువార్తకు విధేయత చూపుటకు నడిపిస్తుంది (రోమీయులకు 6:17, 18) పాపములనుండి మారుమనస్సు పొందుట ద్వారా మరియు పాపక్షమాపణ కొరకు బాప్తిస్మము పొందుట ద్వారా (మార్కు 16:16; అపొస్తలుల కార్యములు 2:38), మరియు సువార్తకు విధేయత చూపుట ఫలితంగా, నీవు రక్షింపబడతావు (1 పేతురు 3:21) మరియు ప్రభువు సంఘమునకు చేర్చబడతావు (అపొస్తలుల కార్యములు 2:47). క్రీస్తు సంఘములో నీవు మరణమువరకు నమ్మకముగా జీవించు బాధ్యతను కలిగియుంటావు (ప్రకటన 2:10).

రక్షణ కొరకు నీవెక్కడ చూస్తావు? తగని స్థలములో రక్షణ కొరకు చూడకు. దానికి బదులు క్రీస్తు వైపు తిరిగి ఆయన యందలి నిజ రక్షణను కనుగొనుము.

---

సూచనలు

[1]"ఆహాజు" అనే పేరు "యెహోయాహాజు" అను పేరుకు పొట్టి రూపమని చెప్పవచ్చును (Charles F. Pfeiffer, *Old Testament History* [Grand Rapids, Mich.: Baker Book House, 1973], 335). ఆహాజు యూదాకు 12వ రాజు మరియు క్రీ.పూ. 735–715 మధ్య పరిపాలించాడు – అతడు తన తాతయైన ఉజ్జియా (అజర్యా) ద్వారా రాజయ్యాడు మరియు అతని తండ్రి యోతాము, అతని కుమారుడు హిజ్కియా తరువాత రాజయ్యాడు. [2]Herbert Lockyer, *All the Kings and Queens of the Bible* (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1961), 131. [3]రెండవ దినవృత్తాంతములు 28:3, ఆహాబు "తన కుమారులను [బహు వచనం] అగ్నిలో కాల్చెను" అని చెబుతుంది KJV, NIVలో కూడ "పిల్లలు" అని ఉంది. [4]మనష్షే కూడ ఇలాంటి పాపమే చేశాడు (2 దినవృత్తాంతములు 33:6). ఇలాంటి హేయమైన కార్యాలు బెన్‌హన్నోము లోయలో జరిగేవి, ఆ స్థలము తరువాత రాజైన యోషీయా ద్వారా అపవిత్రము చేయబడి "అది పట్టణ పు చెత్తవేయు స్థలముగా మార్చబడినది (2 రాజులు 23:10); ఆ విధంగా ఆ లోయ యొక్క శాశ్వతమైన మంటలు 'గెహెన్నా' నరకము యొక్క వివరణ అయింది (మార్కు 9:43)" (J. Barton Payne, "1, 2 Chronicles, in *The Expositor's Bible Commentary,* vol. 4, *1 Kings-Job* [Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1988], 526). [5]2 రాజుల 3:27 చూడు, అక్కడ మోయాబు రాజు తన పెద్ద కుమారుని బలి ఇచ్చాడు. [6]లేవీయకాండము 20:1–5లో ఆలాంటి బలులు ఇవ్వటాన్ని గూర్చి మాట్లాడుతూ "సంతానమును మోలెకు కిచ్చుట," అన్నది. ఏ ఇశ్రాయేలీయుడైనా ఈ అన్యుల అలవాటులో భాగస్థులైనట్లయితే మరణశిక్ష విధింపబడాలి. [7]యూదా సింహాసనము మీద ఆహాజు కంటె ముందున్న రాజైన యోతాము పరిపాలలో సిరియా, ఇశ్రాయేలు యూదాపై బయలు కార్యక్రమాన్ని ప్రారంభించారు (చూడు 2 రాజులు 15:36, 37).

[8]ఇది రాబోవు మెస్సీయ, యేసును గూర్చిన ప్రవచనమనేది ప్రశ్నింపతగనిది. మత్తయి దానిని ఆయనకు అన్వయించాడు కాబట్టి (మత్తయి 1:22, 23). అయినప్పటికి, ప్రవచనము చెప్పిన వెంటనే పుట్టిన ఒక పిల్లవానికి అన్వయించినట్లు అసలు ప్రవచనం కనిపిస్తుంది. కాబట్టి, ఆ ప్రవచనం "దగ్గర" నెరవేర్పు (ఆహాజు దినములలో), "దూరపు" నెరవేర్పు (యేసు క్రీస్తులో) రెండు కలిగి ఉంది. [9]దేవుని ప్రజలు తరచుగా ఇతర దేశాలతో సంబంధాలు కలుపుకొన జూచుటకు శోధింపబడతారు (ఐగుప్తు, అష్షూరు లాంటివి), విడుదల కొరకు దేవుని యందు నమ్మిక యుంచుటకు బదులు అలా చేసినప్పుడు, దేవుని ప్రవక్తలు ఎడతెగకుండ అలాంటి వాదుకలకు వ్యతిరేకంగా మాట్లాడారు.